క్లుప్తంగా

నేడు 'వై ఏపీ నీడ్స్ జగన్'

మునగపాక : మునగపాక సచివాలయ పరిధిలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో ఎం.మన్మథరావు ఒక ప్రకటనలో తెలిపారు. సచివాలయం-2 ప్రాంగణంలో మధ్యాహ్నం 3గంటలకు జరిగే కార్యక్రమంలో ఇంతవరకు ప్రభుత్వం ద్వారా అందిన లబ్ధికి సంబంధించిన ఫ్లెక్సీ ఆవిష్కరణతో పాటు ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తిరాజు, డీసీసీబీ మాజీ చైర్మన్ యు.సుకుమారవర్మ, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ తదితరులు హాజరవుతారన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కులగణన సర్వేపై శిక్షణ

పాయకరావుపేట : ఈ నెల 27 నుంచి కులగణన సర్వే పై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో ఎ.సాంబశివరావు తెలిపారు. నవంబర్ 27 నుండి డిసెంబర్ 10 వరకు సర్వే నిర్వహించడం జరుగుతుందన్నా రు. గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి సచివాలయ ఉద్యోగులు, గ్రామ వలంటీర్లు సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. సర్వేపై మండల పరిషత్ ఆవరణలో గల స్త్రీ శక్తి భవన్‌లో గ్రామ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈవోఆర్డీ చంద్రశేఖర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

సత్యవరంలో పొలంబడి

పాయకరావుపేట : సత్యవరం గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు పొలంబడి కార్యక్రమం నిర్వహించినట్టు ఏవో పి.ఆదినారాయణ తెలిపారు. కార్యక్రమంలో సమగ్ర పోషక యాజమాన్యం, సస్యరక్షణ, కలుపు యాజమాన్యం గురించి రైతులకు అవగాహన కల్పించారు. వరి పంటలో రకాలు, తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి పి.ఆదినారాయణ, మాకవరపాలెం ఎం.ఎ.ఓ.చిరంజీవి, పలువురు రైతులు పాల్గొన్నారు.

స్పర్శలేని మచ్చలుంటే లెప్రసీ కావచ్చు...

ఎస్.రాయవరం : స్పర్శ లేని రాగిరంగు మచ్చలు పై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని పీహెచ్ఎన్ రత్నం అన్నారు. ఎస్.రాయవరం ఉన్నత పాఠశాలలో మంగళవారం లెప్రసీ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శరీరంపై అనేక భాగాల్లో స్పర్శలేని మచ్చలు వస్తాయని, వాటిని గుర్తించి పరీక్షలు చేయించుకోవాలన్నారు. లెప్రసి ప్రారంభ దశలో ఉన్నప్పుడు నివారణకు ఆస్కారం ఉంటుందన్నారు.

పంచాయతీరాజ్ వ్యవస్థతో పల్లెల ప్రగతి

కోటవురట్ల: పల్లెల అభివృద్ధికి పంచాయతీరాజ్ వ్యవస్థ ఎంతో కీలకమని ఎంపీడీవో కాశీవిశ్వనాథరావు అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో కార్యదర్శులకు పంచాయతీరాజ్ చట్టంపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిసారిగా రాజస్థాన్‌లో పంచాయతీరాజ్ వ్యవస్థ అమలు కాగా ఆంధ్రప్రదేశ్ రెండో రాష్ట్రంగా అమలు చేసిందన్నారు. పంచాయతీరాజ్ చట్టాన్ని అనుసరించి ప్రగతికి ప్రణాళిక అవసరమన్నారు. చట్టాన్ని గౌరవించి గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ భానోజీరావు, ఏవో చంద్రశేఖర్, కార్యదర్శి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

వైభవంగా శివస్వాముల అంబలం పూజ

మునగపాక : మండల కేంద్రంలో సాంబశివుని ఆలయ ప్రాంగణంలో మంగళవారం రాత్రి శివ స్వాముల అంబలం పూజ అంబరాన్నంటింది. మంచుకొండల్లో కొలువు తీరిన శివుని సెట్టింగ్‌ను చూసేందుకు స్థానికులు తరలివచ్చారు. శివ భక్తి గీతాలతో, శివనామ స్మరణతో మునగపాక మార్మోగింది. గురుస్వామి మాడెం జోగారావు నేతృత్వంలో సాంబశివ పీఠం నిర్వాహకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అంబలం పూజను తిలకించేందుకు సమీప ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

మత్స్యకారుల జీవన భృతిని పెంచాలి

రాంబిల్లి : మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని నిర్వహించారు. మత్స్యకారులు సమావేశాన్ని నిర్వహించారు. మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. సీఆర్‌జెడ్ చట్టాన్ని అమలు చేయాలని, జీవన భృతిని రూ. 10 వేలుకు బదులు రూ.30వేలుకు పెంచాలని, తీరప్రాంతాల్లో ఐస్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయాలని కోరుతూ తహసీల్దార్ పి.భాగ్యవతికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో వాడనర్సాపురం సర్పంచ్ కారె రామారావు, మాజీ సర్పంచ్ చింతకాయల ఎర్రయ్య, మండల కోఆప్షన్ సభ్యుడు చింతకాయల పెంటయ్య, మత్స్యకార నాయకులు కారె రాముడు, సూరాడ నూకరాజు పాల్గొన్నారు.



'దారి'ద్ర్యం..ప్రగతికి అవరోధం...ఒకనాడు గతుకుల రోడ్లలో పల్లె బతుకులు చితికిపోయేవి. గత ప్రభుత్వం రహదారుల అభివృద్ధిని గాలికి వదిలేస్తే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధికి 'మార్గం' సుగమం చేశారు. ఛిద్రమైన రోడ్ల స్థానంలో అద్దంలాంటి రహదారులు పల్లెలను, పట్టణాలను అనుసంధానం చేస్తున్నాయి. యలమంచిలి మండలంలోనూ, పట్టణంలోనూ పలు సీసీ రోడ్లు, తారు రోడ్లు శత శాతం పూర్తయ్యాయి.



పట్టణంలో పరమేశ్వరి థియేటర్ రోడ్డు



ఏటికొప్పాకలో నూతనంగా వేస్తున్న రోడ్డు

మార్గం.. సుగమం

బురద రోడ్ల నుంచి విముక్తి



నా పేరు కర్రి శివ. మా ఊరు సోమలింగపాలెం గ్రామం. మా గ్రామంలో వీధి రోడ్లు సక్రమంగా లేక మట్టి రోడ్లు ఉండేవి. గ్రామంలో ఏ ఇంటి నుంచి ప్రజలు బయటకు వెళదామన్నా ఏ వీధి చూసినా బురదమయమై ఉండేది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక మా గ్రామంలో అన్ని వీధుల్లో సీసీ రోడ్లు వేశారు. దీని వల్ల రహదారి కష్టాలు తీరాయి.

ప్రమాదాలకు చెక్



నా పేరు కూచిమంచి కనకమహాలక్ష్మి...యలమంచిలి పట్టణంలో మిలట్రీకాలనీలో నివాసం ఉంటున్నాను. నేను ఒక ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయినిగా పని చేస్తున్నాను. నిత్యం పరమేశ్వరి థియేటర్ వైపు నుంచి రైల్వేస్టేషన్ వరకు స్కూల్‌కి నడుచుకుని వెళతాను. వర్షాలు కురిసినపుడు మట్టి రోడ్డులో బురద, గతుకులు మయంగా ఉండేది. అటుగా ప్రయాణం సాగించాలంటే నరకప్రాయంగా ఉండేది. జగనన్న ప్రభుత్వంలో ఈ రోడ్డును తారు రోడ్డుగా మార్చారు. రోడ్డు వేయడం వల్ల ఇపుడు రాకపోకలకు ఎంతో సౌలభ్యంగా ఉంది.

యలమంచిలి : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత పల్లెల్లో పట్టణాల్లో రహదారులకు మోక్షం కలిగింది. గత ప్రభుత్వాలు హయాంలో గ్రామీణ పట్టణ ప్రాంతాలకు నిత్యం రాకపోకలు సాగించే ప్రజలుకు గతుకులు రోడ్లు ఛిద్రమై ప్రమాద కారకాలుగా దీనావస్థలో ఉండేవి. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఏన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ మట్టి రోడ్లకు విముక్తి కలిగింది. యలమంచిలి పట్టణం, మండలంలో అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు , తారురోడ్లు శతశాతం పూర్తయ్యాయి. మండలంలోని ఏటికొప్పాక, జంపపాలెం, తురంగలపాలెం, పద్మనాభరాజుపేట, పేట బయ్యవరం, పులపర్తి ,గ్రామాల్లో వీధి రోడ్లు పూర్తయ్యాయి. పట్టణంలోని సోమలింగపాలెం, పెదపల్లి, తులసీనగర్, తెరువుపల్లి, మంత్రిపాలెం, పరమేశ్వరి థియేటర్ సెంటర్, పెదగొల్లలపాలెం గ్రామాల్లో విస్తృతంగా సీసీ రోడ్లు ఆధునిక హంగులతో పూర్తయ్యాయి .ప్రభుత్వ లక్ష్యాలకు అణుగుణంగా ప్రతి గ్రామంలో నూతన రోడ్లతో ప్రజలకు శాశ్వత కష్టాలు తీరాయి. మండలంలో 13 గ్రామాల్లో రూ.1.50 కోట్లు వెచ్చించి సీసీ రోడ్లు వేసినట్టు అధికారులు తెలిపారు. అలాగే పట్టణంలో కూడా వివిధ గ్రాంట్లతో ప్రతి వీధికి సీసీ రోడ్లు, తారు రోడ్లు వేశారు.





నిర్మాణం పూర్తి చేసుకున్న సీసీ రహదారులు

జగనన్న ప్రభుత్వంలో రహదారులకు మోక్షం

యలమంచిలి పట్టణం, మండలంలో శత శాతం రోడ్లు పూర్తి

పల్లెల్లో , పట్టణంలో ప్రజలకు తీరిన కష్టాలు

పట్టణంలో పూర్తయిన వీధి రోడ్లు 7

1. తులసీనగర్
2. పెద గొల్లలపాలెం
3. మంత్రిపాలెం
4. తెరువుపల్లి
5. సోమలింగపాలెం
6. అగ్రహారం
7. పరమేశ్వరి థియేటర్ రోడ్డు

మండలంలో రోడ్లు వేసిన గ్రామాలు 10

ఏటికొప్పాక	తురంగలపాలెం
పులపర్తి	పోతిరెడ్డిపాలెం,
పద్మనాభరాజుపేట	రుక్మిణీపురం
పేట బయ్యవరం	కొత్తలి
జంపపాలెం	షేకాలీపాలెం

రోడ్డు పనులు జరగాల్సిన గ్రామాలు : 3

- రేగుపాలెం
- లైనుకొత్తూరు
- ములకలాపల్లి



తురంగలపాలెం గ్రామంలో రోడ్డు నిర్మాణానికి కొలతలు తీస్తున్న సిబ్బంది

గంజాయి నివారణకు చర్యలేవి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ బోదెపు గోవింద్

యలమంచిలి : గంజాయి మత్తులో యువత చెడు వ్యసనాల బారిన పడి దురాగాతాలకు పాల్పడుతున్నా ఎక్సైజ్ అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని, గతంలో మండల సమావేశంలో ఎన్నిసార్లు ఈ విషయంపై అధికారులకు చర్యలు తీసుకోమని చెప్పినా పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఎంపీపీ బోదెపు గోవింద్ సెబ్ అధికారుల తీరుపై మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో అసహనం వ్యక్తం చేశారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బోదెపు గోవింద్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండలంలో అన్ని గ్రామాల్లో తీవ్ర వర్షాభావ ప్రభావం వల్ల వ్యవసాయంపై తీవ్ర ప్రభావం పడడం వల్ల రైతులు పెట్టుబడి రాక ఇబ్బందులు పడుతున్నారని, అందువల్ల యలమంచిలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని సమావేశంలో తీర్మానించారు. గ్రామాల్లో సమస్యలపై అధికారుల తీరుపై ప్రజాప్రతినిధులు నిలదీశారు. ఈ సందర్భంగా ఎంపీపీ బోదెపు గోవింద్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలను గ్రామ ప్రజలకు తెలిసేలా ప్రచారం చేయాలని, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు గ్రామాల్లో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చిన వెంటనే పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. గత సమావేశంలో సభ్యులు ప్రస్తావించిన సమస్యలు ఎంత వరకు పరిష్కారం చేశారని ప్రశ్నించారు. పురుషోత్తపురం గ్రామం సమీపంలో ఒక ప్రైవేట్ పరిశ్రమ వారు వరాహనది నుంచి వచ్చే పంట కాలువను తాళ్లమ్మ చెరువుకు నీరు రాకుండా మధ్యలో కల్వర్టు నిర్మించకుండా ఆపేయడం వల్ల రైతులు ఖరీఫ్ పంటల సాగుకు ఇబ్బందులు పడుతున్నారని పంట కాలువ ప్రభుత్వ స్థలమా, ప్రైవేటు స్థలమా అనేది గుర్తించడంలో అధికారులు విఫలమయ్యారని విమర్శించారు. రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు సమన్వయం లేక పొంతన లేని సమాధానం చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటిపై ఏమి చర్యలు తీసుకున్నారని వైస్ ఎంపీపీ రాజాన శేషు అధికారులను ప్రశ్నించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సేనాపతి సంధ్యారాణి, తహసీల్దార్ రాణీ అమ్మాజీ, ఎంపీడీవో అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ శిలపరశెట్టి ఉమ పాల్గొన్నారు.

ఇంటింటా జగన్నినాదం

- గడప గడపలో విశేష స్పందన
- ఎమ్మెల్యే బాబూరావు



నక్కపల్లిలో పథకాలపై ఆరా తీస్తున్న నాయకులు

నక్కపల్లి : ఇంటింటా జగన్నినాదం మార్మోగుతోందని, గడప గడపలోను విశేష స్పందన లభిస్తోందని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. మంగళవారం చినతీనార్లలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏయే సంక్షేమ పథకాలు అమలు చేశారు..ఎంత నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేశారనే విషయాలను వివరించారు. గ్రామంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు వాటికి కేటాయించిన నిధుల వివరాలతో కూడిన ఫ్లెక్సీని ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. ఇంటింటికీ వెళ్లి ఏపీకి జగన్ ఎందుకు కావాలనే...విషయాలను వివరించారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో ఇస్తున్న భృతి సకాలంలో అందుతుందా లేదా? అని ఆరా తీశారు. మత్స్యకారులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకున్న ఘనత జగనన్నదేదన్నారు. గతంలో చంద్రబాబు ఇచ్చిన హామీలను, జగనన్న ఇచ్చిన హామీలను వారికి వివరించి ఎవరు హామీలు నెరవేర్చారని ఆరా తీస్తే చంద్రబాబు వన్నీ బూటకపు హామీలని అధికారంలోకి రావడం కోసం ఇచ్చినవేనని పలువురు లబ్ధిదారులు చెప్పడం గమనార్హమన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు నర్సింహమూర్తి, సర్పంచ్ మునలయ్య, పీఏసీఎస్ అధ్యక్షుడు తాతబాబు పాల్గొన్నారు. నక్కపల్లి సచివాలయం పరిధిలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఏమేరకు అందుతున్నాయో తెలుసుకున్నారు.

రైతు మహా ధర్నాకు తరలిరావాలి

అచ్యుతాపురం (అనకాపల్లి) : నవంబర్ 27, 28 వ తేదీల్లో విజయవాడలో నిర్వహించే రైతు మహా ధర్నాను విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కర్రి అప్పారావు కోరారు. అచ్యుతాపురంలో మంగళవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న ప్రభుత్వ తీరుని నిరసిస్తూ ఈ ధర్నాను నిర్వహిస్తున్నామని తెలిపారు. సీఐటీయూ కన్వీనర్ కె.సోమునాయుడు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.రాము, పోలినాయుడు, జయ, వరలక్ష్మి, మంగమ్మ, పరదేశినాయుడు, శ్రీను, వరలక్ష్మి పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి ఆసరా కల్పిస్తున్నందుకే జగన్ కావాలి



తంగేడులో మా నమ్మకం నువ్వే జగన్ కరపత్రం ఇస్తున్న నాయకులు

కోటవురట్ల: ప్రతి కుటుంబానికి ఆసరా కల్పించి అభివృద్ధికి సోపానాలు వేస్తున్నందుకే ఆంధ్రప్రదేశ్‌కు జగన్ కావాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఆర్.ఎస్. సీతారామరాజు అన్నారు. లింగాపురం, తంగేడు గ్రామాలలో ×ఏపీకి జగనే ఎందుకు కావాలంటే¶ కావాలంటే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. లింగాపురంలో ఉదయం కార్యక్రమం నిర్వహించి ఇంటింటికీ తిరిగి సంక్షేమాన్ని వివరించారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి తంగేడులో కార్యక్రమం నిర్వహించి మా నమ్మకం నువ్వే జగన్ జెండాను ఆవిష్కరించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఆ కుటుంబానికి కలిగిన లబ్ధిని వివరించారు. ఈ సంక్షేమం మరింత అద్భుతంగా కొనసాగాలంటే మళ్లీ జగన్‌నే సీఎంగా చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు, పార్టీ నాయకులు లక్ష్మీనరసింహరాజు, సర్పంచులు కె.శివకుమార్, కె.గంగారత్నం, ఎంపీటీసీలు పెట్ల రాంబాబు, ఆర్.సుజాత, పార్టీ నాయకులు సిద్దాబత్తుల సత్యనారాయణ, చిట్టిబాబు, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

23న సత్యసాయి జయంతి

మునగపాక: తిమ్మరాజుపేటలో ఈనెల 23న భగవాన్ సత్యసాయి బాబా 98వ జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్నట్టు సత్యసాయి భజన మండలి సభ్యులు తెలిపారు. ఉదయం 5 గంటల నుంచి ఓంకారం , సుప్రభాతం, మహా నగర సంకీర్తన, మధ్యాహ్నం 12 గంటలకు మహానారాయణ సేవ, సాయంత్రం 6.30 గంటలకు వేదపఠనం, రాత్రి 7గంటలకు నామ సంకీర్తన ఏర్పాటు చేశారు.

ఆలయానికి సీలింగ్ ఫ్యాన్ల వితరణ

మునగపాక : టి.సిరసపల్లిలోని పేరుగాంచిన వీరభద్రస్వామి ఆలయానికి దాతలు సాయం చేసేందుకు ముందుకొస్తున్నారు. కార్తీకమాసంలో భాగంగా సిరసపల్లి సేవా వికాస సంస్థ సభ్యులు సీలింగ్ ఫ్యాన్లు బహూకరించారు. ఆలయ పురోహితులు అప్పికొండ రామచంద్రరావు, అప్పికొండ బాబులకు ఈ ఫ్యాన్లు అందజేశారు. అధ్యాపకులు పాలమరశెట్టి సత్య జగ్గారావు చేతుల మీదుగా అందజేసిన కార్యక్రమంలో వికాస్ సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలి

మునగపాక : విద్యార్థులు పోటీతత్వాన్ని అలవాటు చేసుకోవాలని వాడ్రాపల్లి సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు కోరారు. వాడ్రాపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో ఇటీవల మ్యాజిక్ బస్ సంస్థ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పలు పోటీల్లో విజేతలకు మంగళవారం నూకరాజు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులో ఏకాగ్రత అలవాటు చేసుకోవాలని, సంస్థ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. హెచ్ఎం రత్నరాజు, సంస్థ నిర్వాహకులు పాలకొండ రమేష్, సంతోషి, శ్యామల కార్యక్రమంలో పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వంలో ప్రజల చెంతకే పాలన



అభివృద్ధి నిధుల వివరాల ఫ్లెక్సీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, చిక్కాల రామారావు

పాయకరావుపేట : ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రజల వద్దకే పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. అనే కార్యక్రమాన్ని మండలంలో గల సత్యవరంలో మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు మండల కార్యాలయాలకు వెళ్లకుండా ప్రతి గ్రామంలోను గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదే అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ వైఎస్సార్‌సీపీ అధికారంలోనికి వచ్చిన తర్వాత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారన్నారు. రూ.2.40 లక్షల కోట్లు ఇంతవరకు ఆయా సంక్షేమ పథకాల కోసం లబ్ధిదారుల ఖాతాలో ప్రభుత్వం జమ చేసిందన్నారు. ఇన్ని సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ రానున్న ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డినే గెలిపించాలని కోరారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, పార్టీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగిస్తున్నారని అన్నారు. రైతులకు రైతు భరోసా, పేదలకు ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి రుణాలు మంజూరు, గ్రామ గ్రామాన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. అనంతరం రూ.17 కోట్ల నిధులతో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ వివరాలతో కూడిన ఫ్లెక్సీని ఎమ్మెల్యే బాబూరావు, చిక్కాల రామారావు ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు సాయిబాబా, జెడ్పీటీసీ సూరిబాబు, ఎంపీపీ పార్వతీ తాతారావు, రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ చోడిపల్లి శ్రీను, పీఏసీఎస్ అధ్యక్షుడు రాజేష్ ఖన్నా, సర్పంచ్‌లు సకిలేటి రాము, వంగలపూడి రామారావు, బాబ్జి, రామగోవిందు, కోటేశ్వరరావు, గెడ్డమూరి శ్రీనివాసరావు, ఎంపీటీసీలు యాగదాసు శ్రీదేవిశేఖర్, సత్యనారాయణ, పల్లేల లక్ష్మణ్, పాయకరావుపేట ఉపసర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి అన్నవరం, సోషల్ మీడియా కన్వీనర్ రామకృష్ణ పాల్గొన్నారు.

మత్స్య సంపద మరింత పెంపొందించాలి

అచ్యుతాపురం(అనకాపల్లి): మత్స్యకారులకు మంచి రోజులు రానున్నాయని యలమంచిలి ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు (కన్నబాబు) అన్నారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకొని అచ్యుతాపురం మండలం మోసయ్యపేట సంతలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్మించిన ఫిష్ ఆంధ్ర దుకాణాలను ఎమ్మెల్యే కన్నబాబు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో పోషకాహారంగా భావించే చేపల సంపదను మరింత పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పూడిమడకలో నిర్మించనున్న జెట్టీ ద్వారా వేలాది మందికి అదనంగా ఉపాధి లభిస్తుందన్నారు. జెట్టీ అనుబంధ వ్యాపారాలు పెరగడం ద్వారా మత్స్యకారులకు ఉపాధి లభిస్తోందన్నారు. జెడ్పీటీసీ లాలం రాంబాబు, కో-ఆప్షన్ జెడ్పీటీసీ నర్మాల కుమార్, కోన లచ్చన్నాయుడు, దేశంశెట్టి శంకర్‌రావు, పిన్నంరాజు వాసు, పంచదార్ల పైడిరాజు, కొమ్మోజు ఈశ్వరరావు, లాలం శ్రీను, మత్స్య శాఖ అధికారులు పాల్గొన్నారు.